# GOVT.DEGREE COLLEGE MARIPEDA MAHABUBABAD DIST
## KAKATIYA UNIVERSITY
2022-23 (A.Y)

# మన ఊరు - మన చరిత్ర

గ్రామం మరిపెడ

మండలం మరిపెడ

జిల్లా మహబూబాబాద్

రాష్ట్రం : తెలంగాణ

అసెంబ్లీ : డోర్నకల్ నియోజకవర్గం

ఎంపి : మహబూబాబాద్ నియోజకవర్గం

| S.NO | NAME OF THE STUDENT | FATHER NAME | COURSE | H.T. No |
|---|---|---|---|---|
| 01 | B.ROHITH KUMAR | B.SRINIVAS | B.A III YEAR | 470211003 |
| 02 | V.SANDEEP | V.SRIRAMULU | B.A III YEAR | 470211202 |
| 03 | M.UMA RANI | M.KONDALAIAH | B.A III YEAR | 470211006 |
| 04 | P.SWETHA | P.RAMA CHARY | B.A III YEAR | 470221103 |
| 05 | B.DIVYA | B.RAJU | B.A III YEAR | 470221204 |

**పర్య వేక్షణ అధికారులు:**

1. M. Nagalaxmi, Lecturer in History.

# మరిపెడ మండలం

మరిపెడ మండలం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన గ్రామం. తెలంగాణ పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ గ్రామం పాత వరంగల్ జిల్లాలోని ఇదే మండలంలో వుంది.

**ఈ మరిపెడ మండలంలోని గ్రామాలు**

1. అనేపురం
2. అబ్బాయిపాలెం
3. ఊల్లెపల్లి
4. ఎడ్జెర్ల
5. గిరిపురం
6. గుండెపూడి
7. చిల్లంచర్ల
8. తానంచెర్ల
9. తాళ్ళఊకల్
10. ధర్మారం
11. నీలికుర్తి
12. పురుషోత్తమయిగూడెం
13. బీఛారాజపల్లి
14. మరిపెడ
15. రాంపురం
16. వీరారం
17. బుర్హానాపురం

**భౌగోళిక నైసరిక స్వపావం;**

మరిపెడ మండలంలో గుట్టలు,, వాగులు లేవు.

1 పెద్ద చెరువు → 643→81.08 విస్తీర్ణం లో చెరువు వుంది.

2 నల్ల చెరువు → 79 → 49.15 విస్తీర్ణం లో చెరువు వుంది.

3 కోండ సముద్రం → 439, →800 విస్తీర్ణం లో చెరువు వుంది.

4 కుంటలు

i. కొండసముద్రం 991→ 10.02 కుంట
ii. ఎల్లమ్మరెడ్డి కుంట 129→ 22.38 → కుంట

**వనరులు :-**

మరిపెడ మండలంలో కొండలు గుట్టలు ఏమి లేవు. వ్యవసాయోగ్యమైన భూమి 80% వుంది అడవి 515 హెక్టార్లు, వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి 63 హెక్టార్లు. శాశ్వత వచ్చిక ప్రాంతాలు, ఇతర మేత భూమి 21 హెక్టార్లు. సాగులో లేని భూమి 340 హెక్టార్లు. బంజర భూమి 1067 హెక్టార్లు, నీటి సౌకర్యం లేని భూమి వివిధ వనరుల నుండి సాగు నీరు లభిస్తున్న భూమి 451 హెక్టార్లు.

**చారిత్రక అంశాలు :-**

మరిపెడ పాత పేరు అల్లిపురం గ వుండేది, గ్రామంలో మర్రి చెట్టు పెద్దగా వుండేది. అందువల్లన మరిపెడ అనే పేరు రావడానికి ప్రధాన కారణం. R&B Guest House ను MARIPEDA ROAD లో నిర్మించారు. అందువల్లన అక్కడ పెద్ద పెద్ద భవనాలు నిర్మిచడం వల్లన బంగ్లా అని పిలవడం జరిగింది. R. సురేందర్ రెడ్డి భూమి దానం చేయడం ద్వారా పెద్ద భవనాలను నిర్మించి ఆలయం, బడులు వంటి ఏర్పాటు చేశారు. సురేందర్ రెడ్డి 1964 తెలంగాణలో ఉద్యమ ప్రభావం వుంది.

**మార్పులు;**

మిషన్ భగీరథ పథకం వచ్చింది, ప్రభుత్వ పథకాలను అమలు చేశారు. హరిత హారం వంటి పథకాల రావడం ద్వారా గ్రామంలో మర్పు వచ్చింది.




అప్పటి కాలంలో ఉన్నా గడిని బడులుగా మారింది. దొరల గడిపోయి - ప్రభుత్వ కళాశాలలు వచ్చింది. భారత ప్రభ్వుతంలో సురేందర్ రెడ్డి 50 సం॥ ప్రజా ప్రతినిదిగా కొనసాగారు. ఊరికి పేరు రావటానికి ప్రత్యేక కారణాలు అప్పుడు రాజులు, దొరలు పాలించేవారు. అందు వల్లన అప్పుడు ఎలాంటి మార్పు లేదు. సురెందర్ రెడ్డి గడిని బడి గా మర్చడం జరిగింది, ఆలయం ఏర్పాటు చేశారు. తను దానం చేసిన భూమిని అన్ని సౌకర్యాల కోసం ఉపయోగించుకుంటారు. డొంకలు, దండు బాటలు వున్నాయి.

**ఊర్లో శాసనాలు ఉన్నాయా**

ఊర్లో ఎలాంటి శాసనాలు లేవు.

**ఊర్లో ఉన్న ఆలయాలు**

వెంకటశ్వరస్వామి, మల్లికార్జునస్వామి , హనుమంతుని గుడి వున్నాయి.

**గ్రామ జీవన విధానం :-**

అసంతృప్తి ,భయంతో కూడిన జీవనం వుండేది. ఆనాడు జీవనం విధానం దొరల పాలనాంలో ఉండింది. భూస్వాముల అదిపత్యంలో ఉండేది గ్రామ జీవన విధానం.

**సామజిక వర్గాల జీవన విధానం;**

గ్రామంలో సామజిక వర్గాల జీవనం ఎంతో అసంతృప్తి, భయంతో కూడిన జీవనం కోనసాగుతు ఉండేంది. దొరల పాలనలో , రాజుల పరిపాలనలో ఎలాంటి రోడ్ల సౌకర్యం ఉండేవి కాదు. వైద్య సౌకర్యం విద్యసౌకర్యం వంటి అలాంటి జీవనం ఉండేది కాదు.

ఆర్థిక అంశాలు;

ఏ పంటలు పండించే వాళ్ళు.

గతంలో వరి, , పేరుశనగ పప్పుదాన్యాలు కంది, పెసర జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు వంటి పంటలు పండించే వాళ్ళు.

ఏ వృత్తులు ఉన్నాయి;.

కుమారుడులు బండాంగులు, ఎర్రతల్లోలు చాశ్రరివాలు వంటి వృత్తులు వారు ఉన్నారు, చాతలవాలు కూడా ఉన్నారు ఈ వ్యక్తులు ఇప్పటికీ గ్రామంలో ఎక్కువగా సుమరుడులు బంత్రాంగులు వాలు ఇప్పటికి ఉన్నారు.

<u>మాకుల జాతర</u> :-



విశాలమైన ప్రాంగణంలో కనిపించే మీసాల వెంకన్న ఆలయం తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్ర శివారులోని మాకుల తండా లో కనిపిస్తుంది. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు దర్శించుకునే ఈ క్షేత్రాన్ని భక్తులే దాదాపు 50 సం॥ క్రితం కట్టారని అంటారు.

స్థల పురాణం :-

పురాణాల ప్రకారం గిరిజన కుటుంబానికి చెందిన బావుసింగ్ వెంకటేశ్వరస్వామి భక్తుడు ఏడాదికి కనీసం 8 సార్లు తిరుపతికి వెళ్లివచ్చే బావుసింగ్ తన వ్యాపార కార్యక్రమాల్లో భాగంగా మరిపెడ వచ్చినప్పుడే అలిసిపోయిన బావుసింగ్ సల్లాని చక్రవర్తుల లక్ష్మీనరసింహాచార్యులు అనీ వేంకటేశ్వర స్వామి భక్తుడి మామిడి తోటలో విశ్రాంతి తీసుకున్నాడట అతడి కలలో స్వామి కనిపించి తనకోసం తిరుపతి వరకు రావల్సిన అవసరం లేదని చెప్పి తోటంతా తిరిగి మాయమైనాడు. నిద్రలోంచి మేల్కోన్న బావుసింగ్ ఈ విషయాన్ని మామిడి తోట యజమాని ఆయన లక్ష్మి నర్సింహచార్యులకు చెప్పాడు. దాంతో ఆయన తన వద్ద వున్న డబ్బుతో, స్థానికుల సాయంతో ఆలయ నిర్మాణం చేపట్టాడంట ఆలయ నిర్మాణం పూర్తయ్యేవరకు అక్కడ వున్న బావుసింగ్ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించాక మరణించాడంట. దాంతో ఆయన కుటుంబ సభ్యులు తండావాసులు బావుసింగే ఆలయం నిర్మించుకోని మరణించాడనే భావనతో ఈ ఆలయానికి ఉత్తర భాగంలో ఆభక్తుడి సమాధిని కట్టించారు. అప్పటి

నుంచి వేంకటేశ్వర స్వామినీ బావుసింగ్ రేజాతిగా పూజించడం ప్రారంభించారట. ఏటా ఈ సమాధి వద్దకు అతడి వంశీకులు వచ్చి గిరిజన సంప్రదాయం ప్రకారం వార్షిక తదియారాధన జరిపిస్తారు.

**వైభవంగా బ్రహ్మోత్సవాలు;**

ఈ ఆలయంలో నేటికి సల్లాని చక్రవర్తుల వంశీకులే అర్చకులుగా కొనసాగుతున్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ నిత్యోత్సవ, పక్సోత్సవ, మాసోత్సవ వార్షికోత్సవాలు  నిర్వహిస్తారు. చైత్ర మాసంలో స్వామికి ఘనంగా జరిపే బ్రహ్మోత్సవాలు కళ్యాణం చుసేందుకు రెండు కళ్ళు చాలవంటారు. గిరిజనులు తమ ఆరాధ్య దైవంగా భావించే బావీసింగ్ బావే ను కోలిచెందుకు ఏడాదికి ఒక్కసారైనా ఇక్కడకు వస్తారు రాత్రి నిద్రచేసి ఆ మర్నాడు ఇక్కడున్న బావిలో 6 చెదలు,11 చెదలు 21 చెదలు చొప్పున నీటిలో తమ మొక్కులకు అనుగుణంగా తలస్నానం చేస్తారు. ఆ తడి బట్టలతోనే పాయసం చేసి అగ్నిహతుడికి సమర్పిస్తారు. ఆ వండిన ప్రసాదంలో తలపైన పెట్టుకుని స్వామికి ఆలయంలో ప్రదక్షిణాలు చేసి స్వామికి అర్పించి, జెండాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇదంతా తమ పిత్ర దేవుడిగా భావించే బావుసింగే బావుకు సమర్పించినట్లుగా బావిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి నిద్ర చేస్తే కోరిన కోర్కెలు తెరవెరుతాయుని నమ్మకం.

ఈ ఆలయం మహబూబాబాద్ జిల్లాలోని ము ల్లంపల్లి - నార్కట్ పల్లి 365 జాతీయ రహదారిపై మరిపెడ పట్టణ శివారులో వుంది. రైలు మార్గంలో రావాలంటే మహబూబాబాద్ లేదా ఖమ్మం రైల్వేస్టేషన్ నుంచి 35 కిమీ దూరం ఉంటుంది.

**మల్లికార్జున స్వామి;**



మరిపెడ గ్రామములో కాకతీయుల నాటి పురాతన శివాలయం కలదు.. కాకతీయులు వారి పాలనలలో Temple Tank పథకం లో భాగంగా నాటి కాకతీయులు నిర్మించిన మల్లికార్జున స్వామి దేవాలయం అత్యాద్భుతమైనది.. అలనాటి నుండి ఈ నాటికి దేవాలయంలో కోలువై ఉన్న శివుడు భక్తులను అనుగ్రహిస్తున్నారు. శిల్ప నిర్మాణం కూడా మిక్కిలి ఆకర్షనీయమైనది.. నాటి రాతికట్టడం. నేటికి చెక్కు చెదరకుండా ఉండటం గమనించవచ్చు. రాళ్ళను ప్రాణం ఉన్న జీవుల వలె మలచడం నాటి శిల్పుల ప్రత్యేకత. శివలింగం పెద్దగా ఉన్నది అప్పటి రాయిని సేకరించడం శిలను శిల్పంగా చెక్కడం అట్టి శిల్పం మిక్కిలి ఆకర్షణీయముగా అమర్చడం ఎత్తైన గోపురం నిర్మించడం నిజంగా అద్భుతమే. అలనాటి నుండి నేటి వరకు ఇట్టి దేవాలయం భక్తిని ప్రశాంతతకు ఆలవాలమైనది. గుడిని నిర్మించే ప్రదేశాన్ని ఎంపిక చేయడమై కూడా ఎంపిక ఇనాటి ఇంజినీర్ ప్రతభను అనుసరించి ఉండి యున్నది. ఆల కాకతీయ కాలం నాటి శివాలయం నిర్మించారు.

**విద్యుత్ సౌకర్యం లేని వ్యవసాయం;**

బోరు బావుల ద్వారా వ్యవసాయం చేసే వారు. అప్పటి కాలంలో మోట బావులు ద్వారా చేసేవారు.

**పాడి పంటలు**

**కోళ్ళ పెంపకం :-**

కోళ్ళ పెంపకం వంటి ఉండేవి కాదు.. వృత్తిపరమైన పెంపకాలు ఉండేవి .

**పాఠశాలకు విద్యుత్ సౌకర్యం ఎపుడు ఏర్పడింది**

పాఠశాలకు విద్యుత్ సౌక్వరం 1981 తర్వాత ఏర్పడింది. వీది దీపాలు వంటి సౌకర్యం వచ్చింది త్వరాత ఆన్ లైన్ క్లాస్ వంటి ప్రారంభం చేసారు.

**వీది దీపాలు ఉన్నాయి**

గ్రామంలో విద్యుత్ సౌకర్యం వచ్చినప్పుడు వీది దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో రోడ్ల పక్కన కూడా దీపాలు ఉన్నాయి.

**పాఠశాలకు విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో**

పాఠశాలకు విద్యుత్ సౌకర్యం వచ్చినప్పుడు మర్పు వచ్చింది. క్లాస్ రూమ్ చదువుకోవడానికి లైట్ ఏర్పాటు చేశారు.

**తోటలు వ్యాపారాలు;**

మమిడి తోటల వ్యాపారాలు,, నిమ్మ తోట దానిమ్మ తోట వ్యాపారాలు ఉండేంది.

**గ్రామానికి సంబంధించి ప్రత్యేక పండుగలు**

గ్రామానికి సంబంధించిన పండుగ పీర్ల పండుగ ముస్లిమ్ వాళ్ళు చేసుకుంటారు. పీర్లను ఒక బొమ్మలాగా చేసి రోజులు జరువుతుంటారు. ప్రతి రోజు డప్పుల చప్పడుతో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. 8 రోజు పీర్లను నీళ్ళలో పడేస్తారు. ఎంతో ఘనంగా 9వ రోజున ఒక జాతరలా జరుపుకుంటారు.

**తీజ్ పండుగ గిరిజన ప్రజలు జరుపుతుంటారు.**




తీజ్ పండుగను ఎంతో ఘనంగా ఆడ పిల్లలు జరుపుతుంటారు.తీజ్ పండుగను ప్రత్యేత నిర్వహించడానికి ముఖ్యమైన కారణం మొర్మియా అనే దేవతను ఆచరించి జరుపుతుంటారు తీజ్ పండుగను.

**ప్రత్యేకత:-** తీజ్ పండుగను వర్షకాలంలో ఆగష్టు నెలలో జరుపుకుంటారు. తీజ్ అనేది గోధుమ గింజల ద్వారా ఏర్పాటు చేస్తారు. తీజ్ పండుగను 9 రోజులు నిర్వహిస్తారు మొదటి రోజున గోధుమ గింజల నీళ్ళ లో నానబెట్టడం జరుగుతుంది. రెండవ రోజున చిన్న గంపను తీసి ఒక్క పందిరి మీద వేస్తారు. మూడవ రోజు నుంచి మూడు పూటలు నిళ్ళు పోయాలి. 8 రోజున ఆడపిల్లలు అందరు కలసి ఉపవాసం ఉండటం జరుగుతుంది. ఆ రోజు ఆడ పిల్ల చెరువు దగ్గర వెళ్ళి మట్టి బొమ్మలను తయారుచేసి తీసుకొని వస్తారు. దాన్ని సాయత్రం ఆ బొమ్మలను తీజ్ ముందు పెట్టి ప్రసాదం వండి మెర్మయ దేవతలను తలచ్చుకొని కోబ్బరి కాయ కోట్టి ప్రసాదం పెట్టడం జరుగుతుంది దాని త్వరాత ఉపవాసం ఉన్నా ఆడపిల్లలు తినడం జరుగుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఉండటం జరుగుతుంది. తీజ్ పండుగను చివరి రోజూ ఎంతోఘనంగా జరుపుకుంటారు. 9 రోజున మెర్మయ దేవతలను తలుచుకొని దానికి మేకను బలివ్వడం జరుగుతుంది. నవ రాత్రులు పూర్తి అయిన త్వరాత రోజు సాయంత్రం తీజ్ ను చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. అలా తొమ్మిది రోజులు పాటు తీజ్ పండుగను జరుపుకుంటారు. గ్రామంలో బంజర సంస్కృతి అలా తీజ్ పండుగను మర్మమ దేవత యొక్క ప్రత్యేకత జరుపుకుంటారు.

### కార్గిల్ స్మారక స్థూపం

మరిపెడ గ్రామంలో, యుద్ధంలో చనిపోయిన భారత సైనికుల జ్ఞాపకార్థం కార్గిల్ స్తూపం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి స్తూపం దగ్గర అమరులైన భారత సైనిక అమర వీరుల యొక్క వివరాలను తెలియజేసే శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగింది. కాల క్రమేణా ఆ యొక్క ప్రాంతాన్ని కార్గిల్ సెంటర్ గ పిలవడం జరుగుతుంది




### వివిధ వృత్తుల మధ్య సమన్వయం

అన్ని వృత్తుల వారు గామపనంగా పనిచేస్తారు. ఒకరి వృత్తి గురించి ఒకరు మట్లాడ్లకుండా అందరు సమన్వయంగా పనిచేస్తారు. అ వృత్తి, ఈ వృత్తి అనే భేదం ఉండదు. సమన్వయంతో ఉంటారు.

### సామాజిక అంశాలు

గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య బేదం లేకుండా అందరు కలిసి ఉంటారు. హిందువు, ముస్లిమ్, క్రైసవులు అని ఎలాంటి భేదం ఉండదు. అందరు ప్రేమ అనురాగంతో కలిసి ఉంటారు.. తక్కువ జాతి, ఎక్కువ జాతి అనే భేదం ఉండదు అందరు అందరికి సమానంగా ఉంటారు. అప్పుడు కాకతీయుల కాలంలో రాజులు, దోరలు కులమత బేదం చూసేవారు. ఇప్పుడు ఉన్న కాలంలో అందరు సమానంగా అనుబందాల తో ప్రేమలతో ఆప్యాయంగా ఉన్నారు.

**గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు ఇప్పుడు**

అప్పుడు గ్రామంలో ఎలాంటి సౌకర్యం ఉండేది కాదు. నీళ్ళ సౌకర్యం లేదు. వైద్య సౌకర్యం లేదు విద్యా లేదు.. రోడ్లు ఉండేవి కావు. అంతటా సరిగా విద్యుత్ సౌకర్యం కూడా ఉండేంది కాదు.

**ఇప్పుడు వ్యవస్థ:**

ఇప్పడు గ్రామంలో చాలా మర్పులు వచ్చాయి. మిషన్ భరద ద్వారా నీళ్ల సౌకర్యం వచ్చా యి. అన్ని సౌకర్యాలు అదుబాటులో ఉన్నాయి ఇప్పుడు చదువుకోవడానికి బ డులు, కాలేజీలు ఉన్నాయి, ఒకప్పటి జీవన విధానం ఇప్పటి స్థితిగతుల మధ్య తేడా ఒకప్పటి జీవనం విధానం దొరల అదినంలో ఉండేంది , ప్రజలు జీవించడానికి దొరల కింద పనిచేయాలి దోరకు చేపిన విధంగా ఉండాలి కులమత బేధం ఉండేదిసురేందర్ రెడ్డి చేసిన భూదానంలో ఆలయం లు, భావనాలు వంటి నిర్మించి అన్ని అవసరల కు అదబాటులో ఉండే విధంగ చేశారు దానితో ప్రభ్వుతం పాఠశాల ద్వారా ప్రజల జీవనం విధానం మరింది. అప్పటి కన్నా ఇపుడు చాలా మార్పులు వచ్చింది

**సాంకుబంటి అంశాలు**

గ్రామవికి సంబంధించిన ఆటపాటలు జాతరలు ఆటపాటలు - కబ్బడి, క్రికెట్ వంటి ఆటలు ఉంటాయి
పాటలు జానపద పటలను పడుకుంటారు.

జాతర - మాతుల జాతర, ,శివరాతిని బాగా జరుపుకుంటారు, శివుని జాతర - నిద్ర మహాశివరాత్రి నాడు పెద్ద గుడ్డు మీద నిర్మించబడ్డ శ్రీవుని మహశివరాత్రి నాడు జతర కొనసాగుతుంది ఈ జాతర మూడు రోజులు కొనసాగుతుంది.
ఈ జాతర పెద్ద జాలుగా జరుపుతుంటారు మహా శివరాత్రి అందరు జగరం ఉండి జరుపుకుంటారు. ఈ జాతరను ఆగసాతయ్య గుట్ట అని పిలుస్తారు ఈ జాతర గుట్ట పైన జరుగుతుంది అందుకే దీనినే ఆగస్ తృపాయ్య గుట్టగా పిలవడం జరుగుతుంది.

ఈ జాతర ప్రతి ఎడాది మహాశివ రాత్రి నాడు జరుపుతుంటారు అలా ఆ జాతర రోజున శివుని పుజించడం జరుగుతుంది ఆధ్యాత్మిక వాతావరణం గ్రామంలో వాతావరణంలో ప్రజలు ఎక్కువగా దేవుని **పుజించడం** జరుగుతుంది ఎంతో ఆద్యాత్మికంగా పూజలు చేస్తారు ఎంతో భక్తితో కూడిన వాలతావరణం గ్రామంలో కనిపిస్తుంది భూప్యత విరుద్వారం 1981 నాటి కాలంలో అక్షరాస్యత శాతం ఎక్కువగా పెరిగియ

16% ఎడ్యుకేషన్ ఉండింది మండలం OC -s 10% ఈ నిరుద్యోగం ఉన్న వాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇప్పుడు ఉద్యోగం చేసే వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉన్నారు

**తెలంగాణలో ఉద్యమం పున్నార్మాణం**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రభావం మ ఊరు పై ఉంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రభావం ఉంది.
తెలంగాణ రాష్ట్ర ప్రభ్వుతం చేపట్టిన ఎన్నో పథకాలలో కొన్ని పదకాలు ఉన్నాయి మిషన్ భగిరద, స్వచ్ఛ భారత్ ,హరిత హారం వంటి పథకాలు అమలు లో పున్నాయి - తెలంగాణ ప్రభ్వుతం అమలలో వచ్చిన త్వరాత చాలా మర్పులు వచ్చాయి.. ఊర్లో అన్ని రకాల సౌకర్యాలు వచ్చాయి. బడులకు విద్యుత్ వాటికి కావలసిన అవసరాలు అన్ని అదించడం జరుగుతుంది..

విద్య త్వరగా అదే విధంగా నీళ్ళ సౌకర్యం, రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది .తెలంగాణ ప్రభ్యుతం రావడం ద్వారా చాలా మార్పులు వచ్చాయి.

**తెలంగాణ వచ్చిన తరువాత ఊర్లో ఇప్పంగా కనిపిస్తున్న మర్పులు;**

తెలంగాణ వచ్చిన తరువాత ఊర్లో తిరుని మిడియాలు కరెంట్ సత్వరం, వీధి రోడ్లను ఏర్పాటు చేయడం., గ్రామంలో ప్రతి వృద్ధులకు పెన్షన్ ఇవ్వడం, బడులకు బెంచిలు విద్యుత్ సౌకర్యం వంటి మార్పులు రావడం జరిగింది.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లను ఏర్పాటు చేయడం, పేద ప్రజలకు రైతు బంధు పదకం ద్వారా డబ్బు ఇవ్వడం, ఇల్లు లేని వాళ్ళకు ఇల్లు ఇవడం వంటి మార్పులు జరిగాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన త్వరువాత చాలా మార్పు వచ్చింది.